సంపుటి :02 సంచిక :257 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

శుక్రవారం 19, డిసెంబర్ 2025

## మేడారం జంక్షన్ సుందరీకరణ

- జాతర నిధుల నుంచి రూ.38 లక్షలతో ఈ జంక్షన్ అభివృద్ధి
- సుందరీకరణ థీమ్స్ ను ప్రారంభించిన మంత్రి ధనసరి అనసూయ సీతక్క

03



## తాళం వేసి ఉన్న ఇండ్లలో చోరీ

- నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు
- రూ.5 లక్షల బంగారు ఆభరణాలు స్వాధీనం

02






## మత్తు మహా`బాద్!

- మానుకోట జిల్లాకేంద్రంలో డ్రగ్స్, గంజాయి చాకెట్ల దందా
- యువతే విక్రయదారుల టార్గెట్.. చక్రం తిప్పుతున్న స్థానిక వ్యాపారి
- పాన్‌షాపులు, కిరాణదుకాణాలకు సరఫరా
- ఇతర ప్రాంతాలకూ దందా విస్తరణ
- చూసీచూడనట్లు వదిలేస్తున్న పోలీస్, విజిలెన్స్, ఆబ్కారీశాఖలు

మహబూబాబాద్ జిల్లాకేంద్రం ఇప్పుడు అక్రమ మత్తు పదార్థాల విక్రయాలకు అడ్డాగా మారుతున్నది. కొంతకాలం నుంచి ఇక్కడ గుట్కా విక్రయాలే కాకుండా, ప్రమాదకరమైన గంజాయి చాక్లెట్లు, డ్రగ్స్ దందా యథేచ్ఛగా సాగుతున్న. విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని స్మగర్లు, విక్రయదారులు రహస్య ప్రదేశాల్లో మత్తు పదార్థాలను విక్రయిస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. మహబూబాబాద్‌కు చెందిన ఒక ప్రముఖ ఖైనీ డిస్ట్రిబ్యూటర్ ఈ ముఠాకు నాయకత్వం వహిస్తున్నట్లు విశ్వసనీయమైన సమాచారం. కిరాణ దుకాణాలు, పాన్ షాపుల ద్వారా సరుకు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గంజాయిని చాక్లెట్ల రూపంలో మార్చి విక్రయిస్తుండటంతో చిన్నారులు కూడా వీటికి ఆకర్షితులవుతున్నారనే ఆందోళన స్థానికంగా వ్యక్తమవుతున్నది.

- అక్షరదర్బార్, మహబూబాబాద్

2



## జాన్పీరీల్ తండా.. గుడుంబా అడ్డా

### రెండేళ్ల నుంచి యథేచ్ఛగా దందా

- ఒకే కుటుంబానికి చెందిన పదిమంది ముఠా
- రోజుకు 400 లీటర్ల తయారీ.. పావుశేరుకు రూ.50
- తయారీకి ప్రమాదకరమైన డస్ట్‌పౌడర్, చక్కెర వినియోగం
- బీట్‌బజార్ షాపులు, బేకరీల నుంచి చక్కెర, పౌడర్ సమకూర్చుకుంటున్న వైనం
- ఇంత జరగుతున్నా `మామూలు`గా చూస్తున్న ఆబ్కారీ, పోలీసులు

2

వరంగల్ నగరంలోని గీసుకొండ మండలం జాన్పీరీల్ తండా ఇప్పుడు గుడుంబా తయారీకి చిరునామాగా మారింది. రెండేళ్ల నుంచి ఇక్కడ గుడుంబా దందా సాగుతున్నా ఎక్సైజ్, డీటీఎఫ్, ఎన్ఫోర్స్‌మెంట్, పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. తయారీదారులు ఒకప్పుడు నాటుసారా తయారీకి పటిక, బెల్లాన్ని వాడేవారు. అయితే.. ఇప్పుడు ఆ స్థానాన్ని ప్రమాదకరమైన 'డస్ట్ పౌడర్' ఆక్రమించింది. డస్ట్ పౌడర్ తో పాటు చక్కెర వినియోగించి గుడుంబా తయారు చేస్తున్నారు. కేవలం లాభాపేక్షతోనే తయారీదారులు ఈ రసాయన పౌడర్లను ఉపయోగిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. – అక్షరదర్బార్, వరంగల్

2



# మత్తు 'మహా'బాద్..!

- మానుకోట జిల్లాకేంద్రంలో డ్రగ్స్, గంజాయి చాకెట్ల దందా
- యువతే విక్రయదారుల టార్గెట్.. చక్రం తిప్పుతున్న స్థానిక వ్యాపారి
- పాన్‌షాపులు, కిరాణదుకాణాలకు సరఫరా
- ఇతర ప్రాంతాలకూ దందా విస్తరణ
- చూసీచూడనట్లు వదిలేస్తున్న పోలీస్, విజిలెన్స్, ఆబ్కారీశాఖలు

**అక్షరదర్బార్, మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లాకేంద్రం ఇప్పుడు అక్రమ మత్తు పదార్థాల విక్రయాలకు అడ్డాగా మారుతున్నది. కొంతకాలం నుంచి ఇక్కడ గుట్కా విక్రయాలే కాకుండా, ప్రమాదకరమైన గంజాయి చాక్లెట్లు, డ్రగ్స్ దందా యథేచ్ఛగా సాగుతున్న. విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని స్మగర్లు, విక్రయదారులు రహస్య ప్రదేశాల్లో మత్తు పదార్థాలను విక్రయిస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. మహబూబాబాద్‌కు చెందిన ఒక ప్రముఖ ఖైనీ డిస్ట్రిబ్యూటర్ ఈ ముఠాకు నాయకత్వం వహిస్తున్నట్లు విశ్వసనీయమైన సమాచారం. కిరాణ దుకాణాలు, పాన్ షాపుల ద్వారా సరుకు సరఫరా చేస్తున్నారనే

## - నర్సంపేటలో..

నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లోని పలు ప్రధాన కిరాణ స్టోర్లు, జనరల్ స్టోర్ల యాజమాన్యాలు కూడా ఈ అక్రమ దందాను నడిపిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మార్వాడీల నిర్వహణలోని కొన్ని దుకాణాలతో పాటు మాదన్నపేట రోడ్డులోని పాన్ షాపులు నిత్యం గంజాయి చాక్లెట్ల విక్రయాలు విక్రయిస్తున్నట్లు స్థానికులు చెప్తున్నారు. ప్రధాన సూత్రధారులను పోలీసులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారనే విమర్శలు వారి నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమ దందాను తుదముట్టించాలని, లేదంటే యువత జీవితాలు నాశనమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆరోపణలు వినిపిస్తున్నాయి. గంజాయిని చాక్లెట్ల రూపంలో మార్చి విక్రయిస్తుండటంతో చిన్నారులు కూడా వీటికి ఆకర్షితులవుతున్నారనే ఆందోళన స్థానికంగా వ్యక్తమవుతున్నది.

## - ఇతర ప్రాంతాలకూ విస్తరణ

అక్రమ దందా కేవలం మహబూబాబాద్‌కే పరిమితం చేయకుండా విక్రేతలు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తొర్రూరు, దోర్నకల్, కొత్తగూడెం జిల్లా కేంద్రం, పాల్వంచ, ఇల్లెందు ప్రాంతాలకు విస్తరిస్తున్నారు. మరో కీలక వ్యక్తి పర్యవేక్షణలో లారీల కొద్దీ గుడుంబా తయారీకి వాడే బెల్లం, గుట్కా సరఫరా జరుగుతోంది. ఇప్పటికే సదరు వ్యక్తిపై 50కి పైగా కేసులు ఉన్నప్పటికీ, స్థానిక పోలీసుల అండదండలతో దర్జాగా తన దందాను కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఈ అక్రమ నెట్‌వర్క్ ద్వారా నిత్యం కోటి రూపాయల వరకు లావాదేవీలు సాగుతున్నాయని, పోలీసు అధికారుల మామూళ్ల మత్తులో ఉండటంతోనే ఈ వ్యాపారం అడ్డులేకుండా సాగుతోందని స్థానికులు మండిపడుతున్నారు.

# జాన్ పీరిల్ తండా.. గుడుంబా అడ్డా

- రెండేళ్ల నుంచి యథేచ్ఛగా దందా
- ఒకే కుటుంబంలో పదిమంది ముఠా
- రోజుకు 400 లీటర్ల తయారీ.. పావుశేరుకు రూ.50
- తయారీకి ప్రమాదకరమైన డస్ట్‌పౌడర్, చక్కెర వినియోగం
- బీట్‌బజార్, బేకరీల నుంచి చక్కెర, పౌడర్ సమకూర్చుకుంటున్న వైనం
- ఇంత జరుగుతున్నా 'మామూలు'గా చూస్తున్న ఆబ్కారీ, పోలీసులు



**అక్షరదర్బార్, వరంగల్ :** వరంగల్ నగరంలోని గీసుకొండ మండలం జాన్పీరీల్ తండా ఇప్పుడు గుడుంబా తయారీకి చిరునామాగా మారింది. రెండేళ్ల నుంచి ఇక్కడ గుడుంబా దందా సాగుతున్నా ఎక్సైజ్, డీటీఎఫ్, ఎన్ఫోర్స్మెంట్, పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. తయారీదారులు ఒకప్పుడు నాటుసారా తయారీకి పటిక, బెల్లాన్ని వాడేవారు. అయితే.. ఇప్పుడు ఆ స్థానాన్ని ప్రమాదకరమైన 'డస్ట్ పౌడర్' ఆక్రమించింది. డస్ట్ పౌడర్ తో పాటు చక్కెర వినియోగించి గుడుంబా తయారు చేస్తున్నారు. కేవలం లాభాపేక్షతోనే తయారీదారులు ఈ రసాయన పౌడర్లను ఉపయోగిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

## - ఒకే కుటుంబానికి చెందిన వారు..

తండాలో ఒకేకుటుంబానికి చెందిన పదిమంది ఈ దందా సాగిస్తున్నట్లు తెలిసింది. 'డస్ట్ పౌడర్' దందా వెనుక ఒక పకడ్బందీ వ్యవస్థ పనిచేస్తోంది. గతంలో వాడిన బెల్లం రవాణాలో పట్టుబడే అవకాశం ఎక్కువగా ఉండటంతో, వ్యాపారులు ఈ డస్ట్ పౌడర్ వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. వరంగల్‌లోని బీట్ బజార్‌కు చెందిన షాపుల వ్యాపారులు కొందరు చక్కెర అమ్ముతున్నారు. చక్కెరతో పాటు ఈ పౌడర్ కలిపి తయారీ చేయడంతో అతి తక్కువ సమయంలోనే గుడుంబా తయారవుతున్నట్లు తెలిసింది. గతంలో బెల్లం వినియోగించడం వల్ల గుడుంబా తయారీకి ఐదు రోజుల సమయం పట్టేదని, ఇప్పుడు ఒక రోజులోనే గుడుంబా తయారవుతుందని తెలిసింది. దందా కేవలం జాన్పీరీల తండాకే పరిమితం కాకుండా చుట్టుపక్కల ఉన్న గీసుగొండ మండలంలోని పలు గ్రామాలు, తండాలకూ పాకుతున్నట్లు తెలిసింది. ఇక్కడ తయారీదారులు శివార్లలో రోజుకు 400 లీటర్ల గుడుంబా తయారు చేసి తమ ఇళ్ల వద్దే నగరంలోని కూలీలు, యువతకు విక్రయిస్తున్నారు. పావుశేరు గుడుంబాను రూ.50కి, లీటర్ గుడుంబాను రూ.300కు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.

## - ఆన్ లైన్ డెలివరీ..

గీసుకొండ మండల పరిధిలో ఉన్నప్పటికీ వరంగల్ నగరంలోనే కలిసిపోయిన జాన్పీరీలతండాలోని గుడుంబా తయారీదారులు డస్ట్ పౌడర్ ను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటున్నట్లు కూడా తెలిసింది. దీంతో ఇది డోర్ డెలివరీ అవుతున్నట్లు సమాచారం. బేకరీ షాపుల్లోనూ ఈ పౌడర్ దొరకుతుండటంతో గుడుంబా తయారీదారులు సులభంగా పొందుతున్నట్లు తెలిసింది. దందా బహిరంగంగా సాగుతున్నా ఆబ్కారీ, ఎన్ఫోర్స్మెంట్, డీటీఎఫ్, పోలీస్ శాఖలు చోద్యం చూస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఈ తండాలో గుడుంబా తయారీ ఎక్కడ జరుగుతుందనేది తెలిసినా, 'మామూళ్ల' మత్తులో ఉండి అటువైపు వెళ్లడం లేదనే విమర్శలూ బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పోలీసు, ఆబ్కారీ శాఖలు స్పందించి ఈ దందాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.



# తాళం వేసి ఉన్న ఇండ్లలో చోరీ

- నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు
- రూ.5 లక్షల బంగారు ఆభరణాలు స్వాధీనం

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ కేయూసీ పోలీస్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసి ఉన్న ఇండ్లలో చోరీకి పాల్పడుతున్న ఓ నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన నిందితుడి నుంచి సూమారు రూ.5 లక్షల విలువ గల 40 గ్రాముల బంగారు అభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత వివరాలను శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఆమె కథనం ప్రకారం.. ఆసిఫాబాద్ జిల్లా తాండుర్ మండలం రేచిని గ్రామస్తుడైన సబ్బాని రంజిత్ ప్రస్తుతం హనుమకొండలో నివాసం ఉంటున్నాడు. రంజిత్ తాండూర్ ప్రాంతంలో భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తూ వచ్చిన డబ్బుతో మద్యం సేవిస్తూ జల్సాలు చేయడంతో తనకు వచ్చే అదాయం సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందు కోసం 2020లో మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి పాల్పడటంతో రంజిత్ ను పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. జైలు నుంచి విడుదలైన నిందితుడు తమ కుటుంబంతో కలిసి గత మూడేళ్లుగా కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఈ నెల 12న నివాసం ఉంటున్న దంపతులు ఇంటికి తాళం వేసి సినిమాకి పోయినట్లు గుర్తించిన నిందితుడు ఎవరికి అనుమానం రాకుండా ఆ ఇంటి తాళం పగులగొట్టి బీరువాలోని 40 గ్రాముల బంగారు అభరణాలతో పాటు రూ.40వేల నగదు, ఒక సెల్ ఫోన్ చోరీ చేసి పారిపోయాడు. తమ ఇంట్లో దొంగలు పడినట్లు గుర్తించిన బాధితులు తమ ఇంట్లో 250 గ్రాముల బంగారు అభరణాల చోరీ జరిగినట్లు ఫిర్యాదు ఇవ్వడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకొని నిందితుడి కదలికలపై నిఘా పెట్టి శుక్రవారం అదుపులోకి తీసుకోని తనిఖీ చేశారు. చోరీ చేసిన బంగారు గాజులను గుర్తించిన పోలీసులు నిందితుడుని విచారించగా తాను చోరీ చేసిన ఇంట్లో కేవలం నాలుగు బంగారు గాజులు, రూ.40 వేల నగదు, ఒక సెల్‌ఫోన్ మాత్రమే చోరీ చేసినట్లు పోలీసుల ఎదుట అంగీకరించాడు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీసీఎస్, కేయూసీ ఇన్ స్పెక్టర్లు రాఘవేందర్, రవి కుమార్, ఫింగర్ ప్రింట్ విభాగం ఇన్ స్పెక్టర్ దేవేందర్, కేయూసీ ఎస్ఐ శ్రీకాంత్, కిరణ్, ఏఏఓ సల్మాన్‌పాషా, హెడ్ కానిస్టేబుళ్ళు మహేశ్వర్, జంపయ్య, కానిస్టేబుళ్ళు మధుకర్, చంద్రశేఖర్, వంశీ, విశ్వేశ్వర్, ఐటీ కోర్ కానిస్టేబుళ్లు నగేష్, ప్రవీణ్ కు డీసీపీ అభినందనలు తెలియజేశారు.

# నాగుర్ల పరామర్శ..



అక్షరదర్బార్, పరకాల: నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన పాడి వరమ్మ మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరరావు పరామర్శించారు. ఆమె భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ సాంబశివరెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మేడారం జంక్షన్ సుందరీకరణ

అక్షరదర్బార్, తాడ్వాయి: ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని తాడ్వాయి– మేడారం జంక్షన్ ను ప్రభుత్వం అభివృద్ధి, సుందరీకరణ చేసింది. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నిధుల నుంచి రూ.38 లక్షలతో ఈ జంక్షన్ అభివృద్ధి చేసి ఇక్కడ ఏర్పాటుచేసిన సుందరీకరణ థీమ్స్ ను శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ లచ్చు పటేల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ తిరిగి అందజేత



అక్షర దర్బార్ ,మొగుళ్ళ పల్లి: మొగుళ్లపల్లి మండలం పర్లపల్లీ గ్రామానికి చెందిన జోరుక రమేష్ సంబంధించిన మొబైల్ ఫోన్ ను పోగొట్టు కున్నాడు బాధితుని ఫిర్యాదు మేరకు మొగుళ్ళ పల్లి ఎస్సై బి అశోక్ ఆదే శాలతో సీఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్ జ్యోతి ఫోన్ ఐఎంఈఐ నెంబర్ సహాయంతో ట్రేస్ చేసి శుక్రవారం సంబంధిత వ్యక్తులకు ఎస్సై తిరిగి అందించారు. పోయిన మొబైల్ ఫోన్ తిరిగి అందించిన మొగుళ్ళపల్లి ఎస్సైకి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## కరకట్ట నిర్మాణానికి శంకుస్థాపన

- రూ.కోటి 95 లక్షల వ్యయంతో నిర్మాణం
- త్వరలోనే పనులను పూర్తి చేస్తాం : మంత్రి సీతక్క



అక్షర దర్బార్, ములుగు జిల్లా ప్రతినిధి :రాష్ట్ర నీటిపారుదల ఆయకట్టు శాఖ ద్వారా సుమారు కోటి 95 లక్షల రూపాయలతో బుటారం జంపన్నవాగు కరకట్ట నిర్మాణానికి శుక్రవారం రాష్ట్ర మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వరదలు వచ్చినప్పుడు జంపన్నవాగు ఉదృతంగా ప్రవహించి బుటారం గ్రామం ముంపుకు గురి అయ్యేది అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం కరకట్ట నిర్మిస్తారని హామీ ఇచ్చి ఈ రోజున కరకట్ట నిర్మాణానికి కోటి 95 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేయడం జరిగిందని తొందరలోనే కరకట్ట నిర్మాణం పూర్తి చేసి గ్రామానికి వరద నుండి ఎలాంటి ప్రమాదం రాకుండా చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు తెలిపారు .ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ , ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న , యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సర్పంచ్ ను సన్మానించిన డా. సంతోష్ కుమార్

అక్షరదర్బార్, పరకాల: దామెర మండలం పసరుగొండ గ్రామ సర్పంచిగా కొట్టే శ్రీవాణి–రమేష్ ఎన్నికైన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సర్పంచిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధికి సర్పంచి చొరవ తీసుకుని ప్రజల ఆశయాలను నెరవేర్చాలని డాక్టర్ సంతోష్ కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోడెల రామ్మూర్తి, వెన్నంపల్లి పాపయ్య, కోడెల రమేష్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్, డీసీసీబీల పాలకవర్గాల రద్దు

- ఇన్ ఛార్జిలకు బాధ్యతల అప్పగింత
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 904 సహకార సంఘాలతో పాటు తొమ్మిది జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల (డీసీసీబీ) పాలకమండళ్లను రద్దు చేస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సంఘాల ప్రస్తుత పాలకవర్గాల కాలపరిమితి ముగియడంతో ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. పాలకవర్గాల రద్దు నేపథ్యంలో సంఘాల రోజువారీ కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు గాను, తక్షణమే పర్సన్ ఇన్‌ఛార్జిలను నియమించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన జిల్లాల పరిధిని దృష్టిలో ఉంచుకుని, మండలాల ప్రాతిపదికన పీఏసీఎస్‌లను పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల రైతులకు సహకార సేవలు మరింత చేరువవుతాయని భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సంఘాల సరిహద్దులు, సభ్యత్వ నమోదు ప్రక్రియ వంటి అంశాలపై అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఈ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాతే కొత్త పాలకవర్గాల కోసం ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కొత్త నిబంధనల ప్రకారం సంఘాలను బలోపేతం చేయడం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు సహకార ఫలాలు అందేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇన్‌ఛార్జిల నియామకం ద్వారా పాలనలో జవాబుదారీతనం పెరుగుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## అనుమానాస్పద రోడ్డు ప్రమాదం

- ఘటనపై అనుమానం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణానికి చెందిన జిట్టబోయిన సందీప్, మహమ్మద్ రఫీ హసన్‌లు కమలపురం మండలం గూనిపర్తి వద్ద బుధవారం (17-12-2025) అనుమానాస్పద రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బంధువుల కథనం ప్రకారం, సందీప్ తనపై ఉన్న కేసు విచారణ నిమిత్తం వరంగల్ కోర్టుకు వెళ్తుండగా, వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ కారు ఢీకొట్టి ఆగకుండా వెళ్లిపోయిందన్నారు. ప్రమాదానికి కారణమైన కారును నాలుగు–ఐదు ద్విచక్ర వాహనాలపై వెంబడించినప్పటికీ, అది అందనంత వేగంగా దూసుకుపోయిందని తెలిపారు. సందీప్‌పై పాత కక్షలు ఉన్న నేపథ్యంలో, కక్షదారులే ఉద్దేశపూర్వకంగా ఢీకొట్టారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదం యాదృచ్ఛికమా? లేక కుట్రతో జరిగిందా? అన్న కోణంలో విచారణ కొనసాగుతోంది.






## అంగన్వాడీ కేంద్రంలో మంత్రి సురేఖ తనిఖీ

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ నగరంలోని బీఆర్ నగర్ లో గల అంగన్వాడీ కేంద్రాన్ని రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందుతున్న పోషకాహారం, పిల్లల హాజరు, శుభ్రత, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను మంత్రి నిశితంగా పరిశీలించారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు సమర్థవంతంగా అమలవ్వాలని ఆదేశించారు.



## ఎమ్మెల్యేను కలిసిన పత్తిపాక నూతన సర్పంచ్

అక్షర దర్బార్, శాయంపేట : ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన శాయంపేట మండలం పత్తిపాక గ్రామ నూతన సర్పంచ్ గజ్జి ఐలయ్య భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని, అందుకు తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ చిట్టిరెడ్డి జంగారెడ్డి, మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా హింగే రవీందర్

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు ఆదేశాల మేరకు హింగే రవీందర్‌ను హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. నియామక పత్రాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, ముఖ్య సలహాదారులు సుకినే సుధాకర్, సురా బాబురావు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రైతుల సమస్యల పరిష్కారానికి సమితి మరింత బలోపేతం కావాలని నాయకులు ఆకాంక్షించారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను
# తక్షణమే పేదలకు ఇవ్వాలి

**ఎంపీసీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

అక్షర దర్బార్, వరంగల్ : కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు వెంటనే పంపిణీ చేయాలని ఎంపీసీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంపీసీఐ(యు) వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు దూపకుంట పరిధిలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను సందర్శించి నిర్మాణ స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ఇండ్లను ఇప్పటికీ పంపిణీ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. దూపకుంటలో సుమారు 2400 ఇండ్లకు గాను సగం మాత్రమే పూర్తవ్వగా, మిగతావి అసంపూర్తిగా మిగిలి అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారాయని విమర్శించారు. అలాగే లక్ష్మి టౌన్షిప్, తిమ్మాపూర్‌లలో పూర్తయిన ఇండ్లను కూడా ఇప్పటివరకు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. వెంటనే పంపిణీ చేయకపోతే పేదలను సమీకరించి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈనెల 20న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం ఇవ్వనున్నట్లు ఎంపీసీఐ(యు) నగర కార్యదర్శి మాలోత్ సాగర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర సహాయ కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి నగర నాయకులు ఎగ్గని మల్లికార్జున్ మాలోత్ ప్రత్యూష మాలి ప్రభాకర్ అప్పనపురి నర్సయ్య మహమ్మద్ మెహబూబ్ పాషా పరిమళ గోవర్ధన్ రాజు తాటికాయల రత్నం చుక్క ప్రశాంత్ నలివెల రవి రామస్వామి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## “ఫర్టిలైజర్ బుకింగ్ యాప్”
# వినియోగించుకోవాలి

- **ఎంఏఓ పోరిక జై సింగ్**



అక్షర దర్బార్, పరకాల : యాసంగి పంటకాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం “ఫర్టిలైజర్ బుకింగ్ యాప్”ను ప్రవేశపెట్టిందని నడికూడ మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్ తెలిపారు. డిసెంబర్ 20 నుంచి రైతులు తమ మొబైల్ నంబర్ ద్వారా ఓటీపీతో యాప్‌లో లాగిన్ అయి, అందుబాటులో ఉన్న సొసైటీలు లేదా ఎరువుల డీలర్ల వద్ద యూరియా బస్తాలకు స్లాట్ బుకింగ్ చేసుకోవాల ని సూచించారు. పంట విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకుని నిర్ణీత కాల వ్యవధిలో బుకింగ్ అవకాశం ఉంటుందని తెలిపారు. పాసుబుక్ లేని రైతులు ఆధార్ ద్వారా, కౌలు రైతులు కూడా ఈ యాప్ ద్వారా యూరియా పొందవచ్చని, డీలర్లు రోజు వారీ స్టాక్, అమ్మకాల వివరాలను తప్పనిసరిగా యాప్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. సాధారణ పద్ధతిలో యూరియా పంపిణీ ఉండదని, రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని తప్పనిసరిగా బుకింగ్ చేయాలని కోరారు. సందేహాల నివృత్తికి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు.

## యాదగిరి లక్ష్మీనరసింహస్వామి
# రథానికి ఘన స్వాగతం



అక్షర దర్బార్, భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన రథాన్ని భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపంలో రథానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ అన్న స్వాగతం పలికారు. కొబ్బరికాయ కొట్టి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ నిర్వహణ కోసం రథంతో పాటు ఉత్సవ విగ్రహాలను సుభాష్ కాలనీకి తరలించారు. కార్యక్రమంలో ఇస్లావత్ దేవాన్, పిప్పాల రాజేందర్, సమ్మయ్య, పొన్నగంటి శీను, బౌద్ధ రాజేష్, బౌతు రమేష్, తోట రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సంపేట గురుకుల పాఠశాలలో
# విద్యార్థుల మధ్య ఘర్షణ



- **ఇంటర్ విద్యార్థుల దాడిలో గాయపడిన స్కూల్ విద్యార్థులు**
- **రాత్రి విధుల్లో సిబ్బంది లేకపోవడమే కారణమంటున్న విద్యార్థులు**

అక్షర దర్బార్, నర్సంపేట : వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని గిరిజన బాలుర గురుకుల విద్యాలయం గురువారం అర్ధరాత్రి రణరంగాన్ని తలపించింది. పాఠశాల విద్యార్థులు, ఇంటర్ విద్యార్థుల మధ్య జరిగిన వాగ్వాదం ఘర్షణకు దారి తీసి పరస్పర దాడులకు దారి తీసింది. ఈ ఘటనలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు స్కూల్ విద్యార్థులపై దాడి చేయగా, తొమ్మిదో తరగతి విద్యార్థి దీపక్‌కు గాయాలయ్యాయి. మరో విద్యార్థిని కింద పడేసి కాళ్లతో తన్నడంతో తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. దాడిలో ఓ విద్యార్థి స్పృహ కోల్పోయి పడిపోయినట్లు తోటి విద్యార్థులు తెలిపారు. బాధితులను విద్యార్థులే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇంత తీవ్రమైన ఘర్షణ జరుగుతున్నా విద్యార్థులను శాంతింపజేయడానికి ఎవరూ ముందుకు రాకపోవడం గమనార్హం. గురుకుల విద్యాలయంలో రాత్రి విధుల్లో ఉపాధ్యాయులు, సెక్యూరిటీ సిబ్బంది తప్పనిసరిగా ఉండాల్సి ఉన్నా, ఆ సమయంలో ఒక్కరు కూడా అందుబాటులో లేరని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. పాఠశాలకు ఒకరు, ఇంటర్‌కు ఒకరు చొప్పున నైట్ స్టే ఉండాల్సి ఉండగా ఈ నిబంధనను పాటించలేదని సమాచారం. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, ఉపాధ్యాయుల బాధ్యతారాహిత్యమే ఈ ఘటనకు కారణమని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. బాధ్యులైన ఉపాధ్యాయులు, అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఘటనపై సమాచారం అందుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు గురుకుల విద్యాలయం యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## నియోజకవర్గంలో గణనీయంగా
# పెరిగిన బీజేపీ ఓటు బ్యాంక్

- **బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోవుల రాణాప్రతాప్ రెడ్డి**

అక్షర దర్బార్, నర్సంపేట : స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిందని, నర్సంపేట నియోజకవర్గంలో బీజేపీ ఓటు బ్యాంక్ గణనీయంగా పెరిగిందని వరంగల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోవుల రాణా ప్రతాప్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నర్సంపేట నియోజకవర్గంలోని 72 గ్రామపంచాయతీల్లో బీజేపీ తరపున సుమారు 350 మంది వార్డు మెంబర్లు, సర్పంచ్ అభ్యర్థులు పోటీ చేశారని చెప్పారు. అందులో ఒక సర్పంచ్‌తో పాటు 26 మంది వార్డు మెంబర్లు గెలుపొందారని, మరో ఆరు గ్రామపంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థులు రెండో స్థానంలో నిలిచారని వివరించారు. మునుపెన్నడూ లేని విధంగా ఈసారి బీజేపీ ఓటు షేర్ పెరగడం పార్టీపై ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి బీజేపీ నిరంతరం పనిచేస్తుందని, రానున్న పరిషత్, మున్సిపల్ ఎన్నికల్లో మరింత విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బీజేపీ తరపున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు మెంబర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షులు, మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ చట్టం
# రద్దు సిగ్గుచేటు

- **సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడు ఈసంపల్లి బాబు**

అక్షర దర్బార్, దుగ్గొండి :2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి కొత్త బిల్లు తీసుకురావడం సిగ్గుచేటని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపల్లి బాబు విమర్శించారు. ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) దుగ్గొండి మండల కమిటీ ఆధ్వర్యంలో గిర్నిబావిలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కొత్త చట్టం కార్పొరేట్ ప్రయోజనాల కోసమేనని, పార్లమెంట్‌లో చర్చ లేకుండా బిల్లును ఆమోదించడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. ఉపాధి హామీ పథకం కోట్లాది గ్రామీణ కార్మికులకు జీవనాధారమని, వెంటనే కొత్త చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పుచ్చకాయల కృష్ణారెడ్డి,అక్కపెల్లి సుధాకర్,కొంగర నరసింహస్వామి,చెల్పూరిమెగిలి,చల్ల నర్సింహ్మా రెడ్డి,ఇజ్జగిరి కనకమల్లు,కోడెం రమేష్,యార నాగరాజు, ఈసంపల్లి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

## ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915